క్లుప్తంగా

చెత్త తొలగింపు



వాజేడు : మండల కేంద్రంలోని రామాలయం ఆవరణలో పేరుకుపోయిన చెత్తను గ్రామపంచాయతీ సిబ్బంది మంగళవారం తొలగించారు. రామాలయం ఆవరణలో చెట్లు ఏపుగా పెరిగి ఆలయ ప్రాంగణం కనిపించకుండా ఉండటంతో చెట్లకు ఉన్న మండలను తొలగించారు. వాటిని మంగళవారం ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు.

చేయూత



కన్నాయిగూడెం : మండలంలోని ముప్పనపల్లి గ్రామానికి చెందిన సెగ్గం కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తలు మండల అధ్యక్షుడు ఎండీ. అప్సర్ పాషా ఆధ్వర్యంలో పరామర్శించి, చేయూతనిచ్చారు. కార్యకర్తలతో అప్సర్‌పాషా బాధిత ఇంటికి వెళ్లి కిష్టయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి భరోసా కల్పించి బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ జాడి రాంబాబు, కిసాన్ జిల్లా ఉపాధ్యక్షుడు అబ్బు రమేశ్, మండల అధ్యక్షుడు తాటి రాజబాబు, నాయకులు చీదరి సుమన్, ప్రభాకర్ భిక్షపతి, వెంకటయ్య, రమ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి నర్సింహరావు, మంచాల సత్యం, మల్లయ్య, భిక్షపతి పాల్గొన్నారు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కన్నాయిగూడెం : మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అప్సర్ పాషా మంగళవారం పంపిణీ చేశారు. బుట్టాయిగూడెనికి చెందిన సునార్కని శంకరయ్యకు రూ.60 వేలు, ముప్పనపల్లి తిప్పనపల్లి సమ్మయ్యకు రూ.60వేలు, లక్ష్మీపురం గ్రామానికి చెందిన బోట సర్వేష్‌కు రూ.12 వేలు అందజేశారు. మండల ఇన్‌చార్జ్ జాడి రాంబాబు, తాటి రాజబాబు, అబ్బు రమేశ్, వెంకటయ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు సహకరించాలి

ఏటూరునాగారం : ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కోరారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో కాంగ్రెస్ నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ నేటినుంచి ప్రారంభమయే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల నమోదులో కాంగ్రెస్ శ్రేణులు తప్పకుండా పాల్గొని అధికారులతో సహకారం చర్యలు అందించాలన్నారు.

సైబర్ ఉచ్చులో యువకుడు

● రూ.2,15,000 పోగొట్టుకున్న వైనం

రేగొండ : సైబర్ మోసగాళ్ల ఉచ్చులో చిక్కిన ఓ యువకుడు ఏకంగా రూ.2,15,000 పోగొట్టుకున్న ఘటన కొత్తపల్లిగోరి మండలంలోని వెంకటేశ్వర్లపల్లిలో చోటు చేసుకుంది. ఎస్సై సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అజ్మీర గణేశ్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో గత నెలలో తన మొబైల్‌లో వాట్సాప్ చూస్తున్న క్రమంలో వచ్చిన మెసెజ్‌ను చూసి టెలిగ్రామ్ గ్రూప్‌లో జాయిన్ అయ్యాడు. తాను చెల్లించిన డబ్బులకు 30 శాతం అదనంగా వస్తాయాని అవతలి నుంచి సైబర్ నేరగాడు ఆశ చూపించాడు. కాగా ఆ మెసెజ్‌లను నమ్మిన గణేష్ రూ.2,15,000 నగదును విడతల వారిగా పంపించాడు. కాగా తాను మోసపోయానని గ్రహించి సైబర్ టోల్ ఫ్రీ నంబర్ 1930 కు ఫోన్ చేశాడు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

‘ప్రమాద’ మలుపులు

● వాహనదారులకు పొంచి ఉన్న ముప్పు
● పట్టించుకోని అధికారులు, పాలకులు

మంగపేట : మండలంలోని ఏటూరునాగారం–బుర్గంపాడు ప్రధాన రహదారిపై పలు చోట్ల మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. తిమ్మంపేట బస్ సెల్టర్ సమీపంలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇదే మూల మలుపు వద్ద జరిగిన పలు ప్రమాదాల్లో నలుగురికి పైగా మృతి చెందగా 10 మందికి గాయాలయ్యాయి.అదే విధంగా కొత్తమల్లూరు–చుంచుపల్లి మధ్య గల టేకు ప్లాంటేషన్, మల్లూరు కోడలుచెరువు, బ్రాహ్మణపల్లి సమీపంలోని మలుపుల వద్ద అదే పరిస్థితి ఉంది. రోడ్డు నిర్వహణపై ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోక పోవడంతో రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడి సంవత్సరం కావొస్తున్న పట్టించుకోక పోవడంతో రోడ్డుపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. దీంతో పాటు రోడ్డుకు ఇరువైపుల పిచ్చి



తిమ్మంపేట పరిధిలో ప్రమాదకరంగా ఉన్న మలుపు

చెట్లు పెరగడంతో మూలమలుపుల వద్ద ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు సైతం కనిపించం లేదు. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలు అతి దగ్గరకు వచ్చే వరకు కూడా కనపడక ప్రమాదకర పరిస్థితి నెలకొంది. నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో 24 గంటలు రద్దీగా ఉండే ప్రధాన రోడ్డుపై మూల మలుపులు ప్రమాదకరంగా మారాయి. సంబంధిత అధికారులు స్పందించి మలుపుల వద్ద ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు తక్షణమే ఏపుగా పెరిగిన తుమ్మ చెట్లు , పిచ్చి మొక్కలను తొలగించాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

ములుగు రూరల్ : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అమ్ముకునే క్రమంలో దళారులను నమ్మి మోసపోకూడదని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ములుగు వైస్ చైర్మన్ మర్రి రాజుయాదవ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని కాశిందేవిపేటలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు రైతులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. రైతులు ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలన్నారు. ‘ఏ’ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,320, ‘బి’ గ్రేడ్ ధాన్యానికి రూ.2,300 చెల్లిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాజుయాదవ్

33 రకాల సన్న ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అహ్మద్‌పాషా, మండల అధ్యక్షుడు చాంద్ పాషా, డైరెక్టర్లు, రైతులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో ‘ఆకాశ దీపం’

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ధ్వజస్తంభం వద్ద ఆకాశ దీపాన్ని మంగళవారం వెలిగించారు. ఆలయ నిర్మాణం నాటినుంచి ఈ కార్యక్రమం చేయడం మొదటి సారి అని ఆలయ అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్‌రావుశర్మ అన్నారు. మంగళవారం సాయంత్రం 6 గంటల తర్వాత ఆలయ ధర్మకర్తలు, ప్రజల సహకారంతో ఆకాశ దీపం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక పూజలు చేసి ఆకాశ దీపాన్ని వెలిగించడం జరుగుతుందని భక్తులు హాజరై ఆకాశ దీపోత్సవాన్ని విజయవంతం చేయాలని అర్చకులు కోరారు.

తహసీల్దార్‌కు సన్మానం



ఎస్ఎస్‌తాడ్వాయి : తాడ్వాయి తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గిరిబాబును బీఆర్ఎస్ మండల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనను బీఆర్ఎస్ నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా తహసీల్దార్ గిరిబాబు మాట్లాడుతూ మండల అభివృద్ధికి పార్టీలకు అతీతంగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య, మాజీ సర్పంచ్‌లు చిడం బాబురావు, జాజ చంద్రం, గౌరమ్మ, తాడ్వాయి మాజీ ఉప సర్పంచ్ అలేటి ఇంద్రాసేనారెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు దిడ్డి మోహన్‌రావు, నాయకులు సిద్దబోయిన వసంతరావు, కృష్ణ ఉన్నారు.

నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

● ఏఐకేఎంకేఎస్
జాతీయ కార్యవర్గ సభ్యుడు ప్రసాద్

ములుగు : మండలంలోని ఇంచర్ల సమీపంలో గల ప్రభుత్వ భూమిలో ఇళ్లు నిర్మించుకుంటే అధికారులు కూల్చడంతో 260 మంది పేదలు రోడ్డుపాలయ్యారని, ప్రభుత్వం స్పందించి వారందరికి ఎక్కడైనా నాలుగు ఎకరాల స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఏఐకేఎంకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ప్రసాద్ కోరారు. ఈ మేరకు జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన నిరుపేద కుటుంబాలు కొన్నేళ్లుగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందు తమ వద్దకు వచ్చిన రాజకీయ పార్టీల నాయకులను పట్టాలు ఇప్పించాలని కోరారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కలెక్టర్, ఆర్డీఓలకు 10 సార్లు, కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి సీతక్క, కలెక్టర్‌కు రెండు సార్లు వినతిపత్రాలు అందించామని గుర్తు చేశారు. ఇదే క్రమంలో అధికారులు ఇచ్చిన రెండు నోటీసులను తీసుకున్నామ



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్

న్నారు. ప్రశాంతంగా ఉన్న గుడిసెవాసులకు వారికి తెలియకుండానే గత 26వ తేదీన రెవెన్యూ అధికారులు, పోలీసులు ఒక్కసారిగా ఇళ్లను కూల్చడం మొదలుపెట్టారని విమర్శించారు. అధికారుల కాళ్లవేళ్లా పడ్డా కనికరించలేదని వాపోయారు. అనంతరం అదే స్పోర్ట్స్ స్కూల్ స్థలాన్ని కేటాయించినట్లుగా తెలిసిందని చెప్పారు. అయినా వెనకడుగు వేయకుండా మంత్రిని కలిసి బాధలు చెబుకున్నామని, ప్రత్యామ్నాయంగా వేరే చోట స్థలం కేటాయించినా పర్వాలేదని అన్నారు. ప్రజాపాలన అని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలను ఇబ్బందులకు గురిచేయడం మానుకోవాలని కోరారు. సమావేశంలో రైతుకూలీ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు బానోత్ నరసింహ, గుడిసెవాసుల సంఘం అధ్యక్షుడు నాంపెల్లి స్వామి, సభ్యుడు మురళి తదతరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల మండల కమిటీ ఎన్నిక

ఎస్ఎస్‌తాడ్వాయి : మండల గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా చెప్పల రాజుకుమార్, ఉపాధ్యక్షులుగా యర్రంగారి వెంకట్, బయ్య రమేశ్, ప్రధాన కార్యదర్శిగా బాసాని సురేష్, సహాయ కార్యదర్శులుగా దేశోజు వెంకటచారి, దుబాసి సుధాకర్, కోశాధికారిగా గోరంటల అశోక్, గౌరవ అధ్యక్షుడిగా కొండబత్తుల లక్ష్మణ్, కొత్తూరి సాంబయ్య, కమిటీ సలహాదారుడిగా మద్దెబోయిన సంతోష్‌ను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షుడు రాజుకుమార్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. మండల అధ్యక్షుడిగా తనను ఎన్నుకున్నందుకు మండలంలోని గ్రామీణ వైద్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు.



రాజుకుమార్, అధ్యక్షుడు

సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ములుగు : రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని బీఆర్ఎస్ నాయకుడు పోరిక గోవింద్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌లు అప్పుల పాలయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు కావొస్తున్నా ఇప్పటి వరకు బిల్లులు మంజూరు చేయకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. సాధారణ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరం



మాట్లాడుతున్న గోవింద్‌నాయక్

అన్నారు. గత ప్రభుత్వంపై ఉన్న రాజకీయ కక్షతో కాలయాపన చేస్తోందని ఆరోపించారు. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకొని పంచాయతీ కార్మికులు, సర్పంచ్‌లకు అండగా నిలబడి నిధులు వచ్చేలా చొరవ తీసుకోవాలని అన్నారు.

గేట్‌వాల్వ్ లీకేజీ.. తాగునీరు కలుషితం

● పట్టించుకోని పాలకులు, అధికారులు

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న పంచాయతీ వాటర్ ట్యాంక్ గేట్ వాల్వ్ లీకేజీ కావడంతో తాగునీరు కలుషితమవుతుంది. అయినా పంచాయతీ అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ ట్యాంక్ నుంచి మండల కేంద్రంలోని పలు వీధులకు పంచాయతీ సిబ్బంది తాగునీటిని అందిస్తున్నారు. కాగా గేట్ వాల్వ్ వద్ద పైపులైన్ లీకేజీ కావడంతో తాగునీరు కలుషితమవుతుంది.గేట్ వాల్వ్‌కు మరమ్మతు చేయించాలని పలుసార్లు పంచాయతీ ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకు వెళ్లిన పట్టించుకోవడం



పెరిక బజార్‌లో లీకేజీ అయిన పైపులైన్

లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పెరిక బజారు, టీచర్స్ క్వాటర్స్ సమీపంలో పైపు లైన్ లీక్ కావడంతో రోడ్లపైకి నీరు చేరి బురద మయంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులైన్ మరమ్మతులు చేయించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



కలుషితమవుతున్న తాగునీరు

‘హరీశ్‌రావు మాటలు నమ్మి మోసపోవద్దు’

ములుగు: హరీశ్‌రావు మాటలు నమ్మి మాజీ సర్పంచ్‌లు మోసపోవద్దని ములుగు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లకు కనీసం వేతనాలు ఇవ్వకుండా అసమర్థ పాలన చేసిందన్నారు. వారి పాలనలో సర్పంచ్‌లు ప్రాణాలు తీసుకున్నప్పుడు ఎందుకు రోడ్డుమీదకు వచ్చి సీఎం కేసీఆర్‌ను అడుగలేదని ప్రశ్నించారు. నేడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్‌లపై మొసలికన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందని ఎద్దేవచేశారు. కావాలనే సర్పంచ్‌లను రెచ్చగొట్టే పనిలో పడ్డారని విమర్శించారు. సర్పంచ్‌లకు రావాల్సిన బిల్లులు, వేతనాలు అందిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారనే విషయాన్ని గమనించాలన్నారు. హరీశ్‌రావు డ్రామాలు ఆపి ఫామ్‌హౌజ్‌లో రెస్ట్ తీసుకోవాలని సూచించారు. గ్రంథాలయాల చైర్మన్ బానోత్ రవిచందర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్, అధికార ప్రతినిధులు ముసినెపల్లి కుమార్‌గౌడ్, అహ్మద్‌పాషా, పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

ఎస్ఎస్‌తాడ్వాయి : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఊకే ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సీపీఎం మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీపీఎం ఆధ్వర్యంలో మండలంలో అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి గిరిజనులకు హక్కు పత్రాలు వచ్చేదాకా పోరాటాలు చేశామన్నారు. ప్రభుత్వం వంద రోజుల్లో అన్ని వాగ్దానాలు అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన నేటికి అమలు చేయలేదన్నారు. రూ.2లక్షల రుణమాఫీ రైతులందరికీ వర్తించలేదన్నారు. సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తామని అమలు చేయకుండా కొర్రీలు పెడుతోందన్నారు. మహిళలకు రూ. 2,500 ఇస్తామన్న హామీ కూడా జాడలేదన్నారు. హామీల అమలుకు ప్రజలను



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

సమీకరించి భవిష్యత్‌లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ముందుగా మండల కేంద్రంలో పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించి పార్టీ జెండాను అవిష్కరించారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బిరెడ్డి సాంబశివ, జిల్లా కమిటీ సభ్యుడు రాజేష్, నాయకులు దాసరి కృష్ణ, ఊకే నాగేశ్వరరావు, తాటికొండ శంకర్, సత్యనారాయణ అల్లం అశోక్, పాయం నారాయణ, భవననిర్మాణ కార్మిక సంఘ నాయకులు శ్రీనివాస్ సత్యనారాయణ పాల్గొన్నారు.

సబ్‌సెంటర్లలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు



మాట్లాడుతున్న వైద్యాధికారి

వాజేడు : మండల పరిధిలోని హెల్త్ సబ్ సెంటర్లలో నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు వైద్యులు మహేందర్, మధుకర్ తెలిపారు. ఈ మేరకు వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. గర్భిణులను కాన్పు కోసం వైద్యశాలకు తీసుకురావాలని సూచించారు. రక్తహీనతతో బాధపడుతున్న వారిని గుర్తించి మందులు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా లెప్రసి గురించి అవగాహన కల్పించారు. వైద్యాధికారి గ్యానస, లెప్రసి అధికారి సత్యనారాయణ, కోటిరెడ్డి, వెంకట రమణ, నాగేంద్ర, సత్య నాగవేణి, చాయాదేవి, లలిత కుమారి, రాజేశ్వరి, వెంకటేశ్వర్లు, శేఖర్ ఉన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

ములుగు : దేశ ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధమని, మూలస్తంభం లాంటిదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం అన్నారు. ములుగు జిల్లా స్వీప్, కళాశాల స్వీప్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం భారతదేశానిదేనని అన్నారు. పురోగతి, పరిపాలన కోసం ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. 2025 జనవరి 1వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ స్వీప్ కన్వీనర్ సతీష్, కళాశాల కన్వీనర్ ఉదయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ బాలయ్య, సీహెచ్ భాస్కర్, కవిత, సోమన్న, శంకర్, తేజోలత, సరిత, నాగమణి, రాధిక, శిరీష, అనిల్‌కుమార్, విజిత, హట్కర్ రమేష్, మౌలానా, అనిత, నవీన్, ఐలయ్య, లక్ష్మి, షరీఫా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మల్లేశం

నాగుల చవితి వేడుకలు



వెంకటాపురం(ఎం): గుడియమ్మ ఆలయం వద్ద..



ఏటూరునాగారం: ఆకులవారిఘణపురంలో




వాజేడు: పుట్ట వద్ద మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

వెంకటాపురం(కె) : మండలంలోని పలు గ్రామాల్లో నాగుల చవితి వేడుకలను మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రసాదాలను తయారు చేసుకొని ఆవు పాలుతో తరలివచ్చి పుట్టలో పాలు పోసి తమ మొక్కులు తీర్చుకున్నారు. మండలంలోని పలు పంచాయతీలతో పాటు మండల కేంద్రంలోని శివాలయం, కనకదుర్గా ఆలయ సమీపంలోని పుట్టలలో మహిళలు పాలుపోశారు.


వెంకటాపురం(ఎం) : మండలంలోని పలు గ్రామాల్లో నాగుల చవితి వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామ సమీపంలోని పుట్ట వద్దకు వెళ్లి పాలు పోసి పూజ ద్రవ్యాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మండల కేంద్రంలోని గుడియమ్మ ఆలయం వద్ద, రామప్ప పరిధిలోని నాగబ్రహ్మక్షేత్రం వద్ద ప్రజలు అధికసంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. అదేవిధంగా రామప్ప రామలింగేశ్వరుడు నాగదేవత అలంకరణలో భక్తులకు మంగళవారం దర్శనమిచ్చాడు. రామప్ప ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ పూజారులు హరీష్‌శర్మ, ఉమాశంకర్‌లు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

ఏటూరునాగారం : మండలంలోని నాగులమ్మ ఆలయం, రామాలయం, శివాలయం, పోచమ్మ గుడి, క్రాస్‌రోడ్డు ప్రాంతల్లోని పుట్టల్లో పాలు పోసి చలివిడి, కోడిగుడ్డు, పండ్లు ప్రసాదంగా అందజేశారు.సంతానం లేని దంపతులు వరం పట్టి పుట్టమట్టిని తెచ్చుకొని పూజలు చేశారు. అలాగే నెయ్యి దీపాలను వెలిగించారు. నాగు పాము పుట్టలు, నాగదేవత ఆలయాలు భక్తులతో రద్దీగా మారింది.

వాజేడు : నాగుల చవితి వేడుకలను మంగళవారం మండల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుంచే ఇంటిల్లి పాది స్నానాలు చేసి పుట్టల వద్దకు చేరుకున్నారు. పుట్టలను శుభ్రం చేసి పాలు పోసి భక్తి శ్రద్ధలతో మొక్కారు.



వెంకటాపురం(కె): పూజలు చేస్తున్న మహిళలు



రామప్ప పరిధిలోని నాగబ్రహ్మక్షేత్రం వద్ద..



ఏటూరునాగారం: ఓడవాడలో..

డైట్ చార్జీల పెంపు హర్షణీయం

ములుగు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం హర్షణీయమని ఇంచర్ల గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి అన్నారు. ఈ మేరకు మంగళవారం గురుకుల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటంతో ఉన్న ప్లకార్డును పట్టుకొని కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.2,100 పెంచిందని అన్నారు. గతంలో విద్యార్థులకు రూ.1,500 చెల్లించేదని పేర్కొన్నారు. కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో నిరుపేద విద్యార్థులకు ఆర్థిక భారం తగ్గుతుందని అన్నారు.

